# రాముడు



MB PUBLICATIONS

మధుబాబు

# యముడు

(షాడో స్పై ఎడ్వెంచర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# యముడు

పకడ్బందీగా ప్లాన్ చేశాడు బషీరుద్దీన్ భారత్ బ్యాంక్ పాట్నా బ్రాంచిని దోచుకోవటానికి. బ్యాంకు బిల్డింగ్ ఫోటోల్ని తెప్పించాడు. అక్కడ పనిచేసేవారి వివరాల్ని సేకరించాడు. ఎవరు ఎప్పుడు ఎక్కడ వుంటారో, ఎటువంటి డ్యూటీలు చేస్తుంటారో డీటెయిల్స్ మొత్తం కూలంకషంగా తన అనుచరులతో చర్చించాడు.

అత్యంత ఆధునికమైన రివాల్వర్స్‌ని తెప్పించి ఇచ్చాడు.

నేలకేసి కొట్టిన మరుక్షణం పెద్ద శబ్దంతో బ్రద్దలై, పరిసరాల్లో దారుణమైన పొగను వెదజల్లే స్మోక్‌బాంబ్స్‌ని కూడా సప్లయి చేశాడు. పాట్నా శివారు గ్రామంలో నివసించే ఒక ముసలి పురోహితుడిని పట్టుకుని బ్రహ్మాండమైన ముహూర్తం పెట్టించాడు.

అయినా సరే ఆఖరి క్షణంలో ఐదు సంవత్సరాల వయసుండే ఒక చిన్న పసిబిడ్డ మూలకంగా చావుదెబ్బ తిని తోక ముడవాల్సిన ఖర్మ పట్టేసరికి అగ్గిరాముడై పోయాడు. అతను సూచించిన ప్లాను ప్రకారం ఉదయం పదకొండు గంటల సమయంలో బ్యాంక్ ఆవరణలోకి ఎంటర్ అయ్యారు అతని అనుచరులు అరడజనుమంది.

అతి జాగ్రత్తగా తీసుకువచ్చిన ఆయుధాల్ని దుస్తుల చాటున భద్రపరుచుకుని, ఎవరికీ అనుమానం కలుగని విధంగా బిల్డింగ్ లోపలికి ఎంటర్ అయ్యారు. కస్టమర్స్ ఎంతో మంది కనిపించలేదు వారికి. ఇద్దరు మగవాళ్ళు, ఒక మధ్య వయస్కురాలు నిలబడి వున్నారు కౌంటర్స్ దగ్గిర.

అయిదు సంవత్సరాల వయసుండే పసిబిడ్డ ఆ మధ్య వయస్కురాలి దగ్గరే నిలబడి అటూ ఇటూ దిక్కులు చూస్తోంది.

పాట్నా అవుట్‌స్కర్ట్స్‌లో నడుపబడే ఒక పెద్ద జింక్ ఫ్యాక్టరీకి సంబంధించినవాళ్లు ఆ మగవాళ్ళిద్దరూ. ప్రతి నెలా పదకొండో తారీఖున ఇచ్చే జీతాలతోపాటు ఫ్యాక్టరీ యాజమాన్యం అ నెలలో కార్మికులకు ప్రకటించిన బోనస్ డబ్బును కూడా బ్యాంక్‌నుంచి డ్రాచేసి తీసుకు పోవటానికి వచ్చి వున్నారు.

ఒకటి కాదు రెండు కాదు.... ఏకమొత్తంగా ఒక కోటి యాభై లక్షల రూపాయల్ని బోనస్ రూపంలో చెల్లించబోతున్నది ఆ కంపెనీ. "బ్యాంక్ మొత్తాన్నీ మనం దోచుకోవాల్సిన అవసరం లేదు.... ఆ ఫ్యాక్టరీ సొమ్మును చేజిక్కించుకున్నా చాలు. మన కష్టం కడతేరుతుంది. చాలా జాగ్రత్తగా హేండిల్ చేయండి.... ఎలాంటి పొరపాటు చేయకండి." తమ స్థావరం నుంచి బయలు దేరుతూ వుండగా తన అనుచరులకు ఒకటికి పదిసార్లు చాలా గట్టిగా చెప్పాడు బషీరుద్దీన్.

మెరికల్లాంటివాళ్ళు ఆ అనుచరులు, చెప్పినవి చెప్పినట్లు తూచా తప్పకుండా చేసి చూపించగల దిట్టలు. తమ బాస్ చేసిన హెచ్చరికలు చెవుల్లో మార్మోగుతుండగా కేష్ కౌంటర్స్ దగ్గిరికి వచ్చి చాలా కాజువల్‌గా నిలబడ్డారు వారందరూ. అదిగో - అప్పుడే చెదిరిపోసాగింది బషీరుద్దీన్ కల. అందుకు అతనిచ్చిన ట్రైనింగ్ చాలకపోవడం కారణం కాదు.

దొంగతనం ఎలా చేయాలో, ఎవరైనా ఎదురు తిరిగితే ఎలా తప్పించుకోవాలో, దొంగిలించిన కేష్‌తో బిల్డింగ్ బయటికి ఎలా పారిపోయి రావాలో, అన్నీ సవివరంగా నూరిపోసిన బషీరుద్దీన్ దొంగతనం చేసే సమయంలో చిన్న పిల్లలు ఎదురయితే ఎలా ప్రవర్తించాలో తన అనుచరులకు చెప్పటం మరిచిపోయాడు.

కేష్ కౌంటర్స్ దగ్గిరికి వచ్చిన అతని అనుచరుల్ని చూసి, వారి పర్సనాలిటీలను గమనించి కొంచెంగా భయపడింది మధ్య వయస్కురాలితో అరుగుదెంచిన పసిబిడ్డ.

"వాళ్ళేం చేయరమ్మా.... మామయ్యలు... మామయ్యల్ని చూసి ఎవరైనా భయపడతారా?" అని ధైర్యం చెప్పింది మధ్యవయస్కురాలు.

ఆ మాటలతో కాస్తంత తేరుకుంది ఆ పసిబిడ్డ.

"మీరు నాకు మామయ్యలు అవుతారా?" అని ఓ అనుచరుడిని అడిగింది. ఔనని తల వూపితే బావుండేది... అప్పుడే కౌంటర్ వెనుక

వుండే కేషియర్ స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి కరెన్సీ బండిల్స్‌ని తీసుకువస్తూ వుండటం కనిపించింది ఆ అనుచరుడికి.

"మామయ్య లేదు గీమయ్య లేదు, నోరుమూసుకో" కనులు చిట్లిస్తూ కసురుకున్నాడు ఆ బిడ్డని.

చిన్నముఖం అయిపోయిందా బిడ్డ వదనం... గిర్రున తిరుగుతున్న కన్నీటిని బలవంతంగా అదుకుకుంటూ విసురుగా ముక్కును ఎగబీల్చి విసవిసా బిల్డింగ్ ముఖద్వారం దగ్గిరికి బయలు దేరింది.

"బయటకు పోకు బేబీ.... నాలుగు నిముషాల్లో పని అయిపోతుంది. ఇంటికి వెళ్దాం, నువ్వు బయటికి వెళ్ళకు." అని హెచ్చరించింది మధ్య వయస్కురాలు.

ఎక్కువమంది కస్టమర్స్ లేకపోవడం వల్ల ఆ మాటల్ని స్పష్టంగా విన్నాడు ముఖద్వారం దగ్గిర డబుల్ బారెల్ షాట్ గన్‌ని పట్టుకుని నిలబడి వున్న బ్యాంక్ వాచ్‌మన్. విసవిసా వస్తున్న బేబీని ద్వారం దగ్గిర ఆపేశాడు. బేబీ వయసున్న బిడ్డ అతనికి వున్నది. అందువల్ల చంటిపిల్లల అలకల్ని గురించి బాగా తెలుసతనికి.

"ఏంటి బేబీ.... ఏమైంది? వచ్చేస్తున్నావ్?" చుబుకం పుణుకుతూ లాలనగా అడిగాడు.

ఆ కంఠంలోని ఆర్ద్రతను గమనించేసరికి, చల్లటిగాలి సోకిన మేఘం వర్షించినట్లు జలజలా బేబీ బుగ్గల మీదికి వచ్చేశాయి కన్నీళ్ళు.

"నన్ను ఆ మామయ్య నోరు మూసుకో అన్నాడు... అనవసరంగా కసిరాడు." వెక్కిళ్ళు పెడుతూ కేష్ కౌంటర్స్ కేసి చూపించింది. జింక్ ఫ్యాక్టరీనుంచి వచ్చిన వాళ్ళతో పాటుగా నిలబడివున్న ఆజానుబాహువులు ఆరుగుర్నీ చూశాడు వాచ్‌మన్. "ఏ మామయ్య కసిరాడమ్మా?" అని మరోసారి లాలనగా అడిగాడు.

"అదుగో.... ఆ నల్లప్యాంటు మామయ్య. ప్యాంటు జేబులో చేయి పెట్టుకున్నాడు. నల్లగా, లావుగా, పొడుగ్గా వున్నది ఏదో... దాన్ని గట్టిగా పట్టుకున్నాడు." తనను కసిరిన పెద్దమనిషిని గురించి పూర్తి వివరాలు అతనికి తెలియజేసింది బేబీ. అంతవరకూ ఆమె దుఃఖాన్ని పోగొట్టటం కోసం మాట్లాడాడు వాచ్‌మన్. ఇప్పుడు ఆమె చెప్పిన వివరాల్ని విని, మరింత పరిశీలనగా చూసే సరికి, ఛలిగాలి వీచినట్లు జలదరించింది అతని శరీరం.

నలుపు రంగు ప్యాంటు ధరించిన వ్యక్తి దగ్గిర నల్లగా లావుగా వున్నది ఏదో కాదు... తళతళ మెరుస్తున్న రివాల్వర్. పసిబిడ్డ చెప్పకపోతే

ఆ విషయాన్ని తను గమనించి వుండేవాడు కాదనే మాట మనసులో మెదిలేసరికి చేదుగా మారింది అతని నోరు.

క్షణం కూడా ఆలస్యం చేయలేదతను.ముఖద్వారం పక్కనే గోడకు అరేంజ్ చేయబడి వున్న ఎలర్ట్ అలారంని గట్టిగా ప్రెస్ చేశాడు. "దొంగలు బ్యాంక్‌లోకి వచ్చారు... జాగ్రత్తపడండి అందరూ.... చోర్ బద్మాష్ ఆగయా" అని బిగ్గరిగా అరుస్తూ, తన్ గన్‌ని గాలిలోకి ఎత్తి ట్రిగ్గర్‌ని ప్రెస్ చేశాడు.

సరిగ్గా అప్పుడే గుండెలు జలదరించేటట్లు శబ్దం చేయసాగింది ఎలర్ట్ అలారం. ఆ శబ్దానికి దారుణమైన షాట్‌గన్ మోత తోడయ్యేసరికి దద్దరిల్లిపోయింది బ్యాంక్ లోపలిభాగం.

స్ట్రాంగ్ రూమ్‌లోంచి తీసుకొచ్చిన కరెన్సీ బండిల్స్‌ని కౌంటర్ కింది భాగంలో వున్న ఖాళీ స్థలంలోకి విసిరేశాడు బ్యాంక్ కేషియర్. వాటితో పాటు తనూ ముందుకు వంగి ఉడుత మాదిరి ఆ ప్లేస్‌లో దూరిపోయాడు.

తాము చేస్తున్న రికార్డ్ వర్క్‌ని వదిలేసి కుర్చీలలో నుంచి లేచారు బ్యాంక్ సిబ్బంది. రెండే రెండు క్షణాలు టేబిల్స్ చాటుకు దూకి తలలు దాచుకున్నారు. ఉన్నట్లుండి స్టార్ట్ అయిన ఆ గందరగోళాన్ని గమనించి బిత్తరపోతున్న బేబీని ఎడమచేత్తో బిల్డింగ్ బైటికి నెట్టాడు వాచ్‌మన్.

"లొంగిపొండి.... చేతుల్ని గాల్లోకి ఎత్తి లొంగిపొండి" అంటూ షాట్‌గన్ రెండో బారెల్‌కి సంబంధించిన ట్రిగ్గర్‌ని కూడా ప్రెస్ చేశాడు. ఉరుము

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=63**

*  *  *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**